# సబ్బండ వర్గాలకు సీఎం కేసీఆర్ సమ ప్రాధాన్యం

• ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట, అక్టోబర్ 6: ముఖ్యమంత్రి కేసీఆర్ సబ్బండ వర్గాలకు సమ ప్రాధాన్యం అందిస్తూ వారి అభివృద్ధి, సంక్షేమానికి పాటు పడుతున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండల కేంద్రంలో రెడ్డి, అంబేద్కర్, పద్మశాలీ, గౌడ సంఘాల భవన నిర్మాణ పనులతో పాటు పల్లె దవాఖానకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం దేశం గర్వించేవిధంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రతి కుటుంబంలో మనో ధైర్యాన్ని, సంతోషాన్ని కల్పిస్తుందన్నారు. ప్రతి పక్షాలకు దిమ్మతిరిగేలా బీఆర్ఎస్ మెనిఫెస్టో రాబోతుందన్నారు. ఎవరు ఎన్ని జిమ్మిక్కులు చేసిన హాట్రిక్ కొట్టేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, జడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్ మోహన్, సర్పంచులు గుత్తా నర్సింహరెడ్డి, ఎడ్ల మహేందర్‌రెడ్డి, అప్పం లక్ష్మీనర్సు, ఉప్పు ప్రకాష్, ఎంపీటీసీలు గొరిగే నర్సింహ, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, వేమవరపు సుధీర్‌బాబు, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మందడి ఉదయ్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి పోశబోయిన మల్లేశం, మార్కెట్ వైస్ చైర్మెన్ కంభంపాటి శ్రీనివాస్, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఆవుల నరేందర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పోతరాజు సాయికుమార్, నీల దయాకర్, అంతటి రమేశ్, మందడి సాగర్‌రెడ్డి, బందెల రాములు, కూనూరు ముత్తయ్య, ఆముద లక్ష్మణ్, పద్మశాలీసంఘం అధ్యక్షకార్యదర్శులు రచ్చ యాదగిరి, ప్రధానకార్యదర్శి కైరకొండ నాగభూషణం పాల్గొన్నారు.

**మూడో సారి కేసీఆర్ సీఎం కావడం ఖాయం**

కట్టంగూర్ : అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని అయిటిపాముల, రామచంద్రాపురం గ్రామాల్లో రూ.41 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు, చెర్వుఅన్నారంలో బయో పర్టిలైజర్ ఆర్గానిక్ వెజిటేబుల్ వెస్ట్ ఎరువుల తయారీ భవనానికి శంకుస్థాపన, గంగదేవిగూడెంలో ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ లిమిటెడ్ కంపెనీలో సోలార్ కోల్డ్ రూమ్, లెమెన్ గ్రేడింగ్ మిషన్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మరోసారి అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని, ప్రజల ఆశీర్వాదంతో కేసీఆర్ సీఎం కావడం ఖాయమన్నారు. హామీలను అమలు చేసిన చరిత్ర కాంగ్రెస్‌కు లేదని, ఆ పార్టీ నాయకుల మాటలకు ప్రజలు మోసపోవద్దన్నారు. రైతులందరినీ సంఘటిత చేసేందుకు రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఉద్యానవన జిల్లా అధికారి సంగీతలక్ష్మి, నాబార్డు డీడీఎం వినయ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహరెడ్డి, నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, జడ్పీటీసీలు తరాల బలరాములు, మాద ధనలక్ష్మి, రామచంద్రాపురం సర్పంచ్ ప్రియాంక, ఎంపీటీసీలు బెల్లి మహాలక్ష్మీసుధాకర్, నల్లమాద వీరమ్మాసైదులు, ఏట శ్రీనివాస్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఊట్కూరి ఏడుకొండలు, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, నాయకులు చౌగోని నాగరాజు, నర్సింగ్ రవి, అనంతుల సైదులు, బెల్లి రవి పాల్గొన్నారు.



కట్టంగూర్: అయిటిపాములలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

### స్త్రీ శక్తి భవనం ప్రారంభం

చిట్యాల: చిట్యాల పట్టణంలో రూ.36లక్షలతో నూతనంగా నిర్మించిన స్త్రీ శక్తి భవనాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా అందించే లింకేజీ రుణాలతో స్వయం ఉపాధికి బాటలు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, ఎంపీడీఓ లాజర్ పాల్గొన్నారు.

### సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

నకిరేకల్: మండలంలోని ఓగోడు గ్రామంలో రూ.10 లక్షలతో చేపట్టనున్న సీసీరోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో జడ్పీటీసీ మాద ధనలక్ష్మీనగేశ్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, కమిషనర్ బాలాజీ, ఎంఈఓ మేక నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

### వెంకన్న కుటుంబానికి పరామర్శ

నకిరేకల్ పట్టణానికి చెందిన మాచర్ల వెంకన్న శుక్రవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మరణించారు. వెంకన్న మృతదేహానికి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.20 వేలు ఆర్థిక సాయం అందజేశారు.



మునుగోడు : లక్ష్మీదేవిగూడెం- తుర్కగూడెం బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

## బీఆర్ఎస్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి

ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి
మునుగోడు మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మునుగోడు, అక్టోబర్ 6 : బీఆర్ఎస్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభార్‌రెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో సుమారు 10 కోట్ల వ్యయంతో సానబండ నుంచి చండూరుకు బీటీ రోడ్డు, చొల్లేడు గ్రామం నుంచి కొండాపురం మధ్యలో కల్వర్టుకు సీసీ రోడ్డు, లక్ష్మీదేవిగూడెం నుంచి తుర్కగూడెం మధ్యలో మర్రివాగుపై బ్రిడ్జి నిర్మాణం, దుబ్బకాల్వ గ్రామం నుంచి కొరటికల్ మధ్య వాగుపై బ్రిడ్జి నిర్మాణా పనులకు శుక్రవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ హయాంలో గ్రామాలు అభివృద్ధిలో పరుగులు పెడుతున్నాయని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ప్రతి మారుమూల గ్రామాలకు సైతం బీటీ రోడ్లు సౌకర్యం కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బండ పురుషోత్తం రెడ్డి, పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, సర్పంచ్ మిర్యాల వెంకన్న, జనిగల మహేశ్వరి, వల్లూరి పద్మా లింగయ్యఎంపీటీసీ వనం నిర్మలా యాదయ్య, మిర్యాల లక్ష్మమ్మా బీరప్ప, పోలగోని సైదుల గౌడ్ బీసం మల్లేశ్‌యాదవ్, ఈద శరత్‌బాబు, పందుల శ్రీను, ఈద రాములు, పాలకూరి ఆశోక్, రావిరాల కుమార్‌స్వామి, దుబ్బ రవి, ధనలక్ష్మి, వనం సురేశ్, నకిరేకంటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

**కాడిలబావి తండా సర్పంచ్ బీఆర్ఎస్‌లో చేరిక**

సంస్థాన్ నారాయణపురం :మండలంలోని కాడిలబావి తండా బీజేపీ సర్పంచ్ కాత్రోతు శ్రీను నాయక్ గుడిమల్కాపురం ఎంపీటీసీ శివరాత్రి కవిత సాగర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సర్పంచ్‌కు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీను మాట్లాడుతూ సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తండా అభివృద్ధి కోసమే బీఆర్ఎస్‌లో చేరానని తెలిపారు.

## ఎమ్మెల్యే కూసుకుంట్ల నన్ను అవమానించలేదు : వైస్ ఎంపీపీ రాజు

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 6 : మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మండల కేంద్రంలో ఇటీవల గిరిజన గురుకుల పాఠశాల ప్రారంభోత్సవంలో తనను కులం పేరుతో దూషించారని వచ్చిన ప్రచారంలో నిజం లేదని వైస్ ఎంపీపీ రాజు తెలిపారు. నా ఇంటి పేరు ఆంగోతు రాజు కావడంతో పొరపాటున ఎమ్మెల్యే ఆంబోతు రాజు అని ప్రస్తావించారని, పొరపాటు తెలుసుకున్న ఎమ్మెల్యే వేదికపై అందరి సమక్షంలోనే సారీ చెప్పారని తెలిపారు. కావాలనే కొందరు దీనిపై ఎమ్మెల్యే పై దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. తండాలకు అధిక నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పై ఆరోపణలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ ఆంగోతు రాజు

## సమస్య పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలి

• చిట్యాల మండల సమావేశంలో ఎంపీపీ సునీత

చిట్యాల, అక్టోబర్ 6 : గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని ఎంపీపీ కొలను సునీతావెంకటేశ్ గౌడ్ అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మండల పరిషత్ సర్వ సభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా పిట్టంపల్లిలో విద్యుత్ లో ఓల్టేజీతో ఇబ్బందులు పడుతున్నామని ఎంపీటీసీ దేవరపల్లి సత్తిరెడ్డి అధికారులకు దృష్టికి తీసుకువచ్చారు. గుండ్రాంపల్లి, ఎలికట్టె గ్రామాల్లో విద్యుత్ సమస్యలను పరిష్కరించి, కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని ఎంపీటీసీ గొలనుకొండ దశరథ, సర్పంచ్ రత్నం పుష్ప అధికారులకు తెలిపారు. మండల పరిషత్ ఆదాయ, వ్యయాలను నాలుగేండ్లుగా తెలుపడం లేదంటూ వెలిమినేడు ఎంపీటీసీ సభ్యురాలు దేశబోయిన స్వరూపానర్సింహ ప్ల కార్డులతో నిరసన తెలుపుతూ సభ జరగకుండా అడ్డుకున్నారు. దాంతో ఈ నెల 12న ప్రత్యే క సమావేశం నిర్వహిస్తామని ఎంపీపీ హామీ ఇవ్వడంతో ఆమె ఆందోళనను విరమించారు. సమావేశంలో వైస్ ఎంపీపీ మర్ల అలివేలు రాంరెడ్డి, జడ్పీటీసీ సుంకరి ధనమ్మాయాదగిరి, డీటీ రాగ్యానాయక్, ఎంపీఓ పద్మ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సునీత

### శివన్నగూడెంలో వైకుంఠ ధామం ప్రారంభం

మర్రిగూడ, అక్టోబర్ 6 : శివన్నగూడెంలో నిర్మించిన వైకుంఠధామాన్నినుఎంపీపీ మెండు మోహన్ రెడ్డి,జడ్పీటీసీ పాశం సురేందర్ శుక్రవారం ప్రారంభించారు.గ్రామాల్లో ప్రభుత్వం నిర్మించిన వైకుంఠధామాలు ఆధునిక హంగులతో పార్కుల్లాగా ఉన్నాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్ రావు,ఎంపీఓ యూసుఫ్, సర్పంచ్‌లు నల్ల యాదయ్య,చిట్యాల సబితాయాదగిరి రెడ్డి,ఆంబోతు సుధాకర్ నాయక్, నున్సావత్ సక్కుబాయిబిచ్చునాయక్, కోఆప్షన్ మెంబర్ యాకూబ్‌అలీ, బీఆర్ఎస్ మునుగోడు కోఆర్డినేటర్ మహ్మద్ అబ్దుల్ రజాక్, మండల ఉపాధ్యక్షుడు పాండుగౌడ్ పాల్గొన్నారు.

## గొల్లకుర్మల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

• మర్రిగూడ ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి

మర్రిగూడ, అక్టోబర్ 6 : గొల్లకురుమల ఆర్థికాభివృద్ధే లక్ష్యమని ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి అన్నారు. మండలంలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన గొల్లకురుమలకు మంజూరైన 18 యూనిట్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా కమిటీ సభ్యుడు, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు మారగోని వెంకటయ్య, వెటర్నిటీ అసిస్టెంట్ ఎల్లేశ్, బీఆర్ఎస్ నాయకులు దగ్గుల లింగం, నూకల మల్లేశ్, జాల విగ్నేశ్, నీల యాదగిరి, గొర్రె మల్లయ్య, కడారి నరేశ్, గొల్ల కురుమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

మునుగోడులో..


మునుగోడు : మండల కేంద్రానికి చెందిన 12 మంది గొల్ల, కురుమలకు మంజూరైన గొర్రెల యూనిట్లను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద లబ్ధిదారులకు ఎంపీపీ కర్నాటి స్వామియాదవ్ శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బండ పురుషోత్తం రెడ్డి, యాదవ సంఘం మండలాధ్యక్షుడు బీసం మల్లేశ్‌యాదవ్ బీఆర్ఎస్ నాయకులు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, పందుల శ్రీను, రావిరాల కుమార్ స్వామి, వనం సురేశ్, దుబ్బ రవి, నకిరేకంటి వెంకన్న పాల్గొన్నారు.



మునుగోడు గొర్రెలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ స్వామియాదవ్

## క్రీడా సామగ్రి అందజేత

చౌటుప్పల్,అక్టోబర్ 6 : చౌటుప్పల్ మున్సిపాలిటీపరిధిలోని తంగడపల్లి గ్రామంలో క్రీడాకారులకు క్రీడా కిట్లు శుక్రవారం అందజేశారు. గిఫ్ట్ ఏస్మైల్‌లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని సుమారు 20 టీమ్‌లకు ఈ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్ ఆలె నాగరాజు, మాజీ సర్పంచ్ ముటుకుల్లోజు దయాకరా చారి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



తంగడపల్లిలో కిట్లు అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మునుగోడు : మండలంలోని ఆయా గ్రామ సర్పంచులు,కార్యదర్శులకు ఎంపీడీఓ కార్యాలయంలో క్రీడా సామగ్రిని ఎంపీపీ కర్నాటిస్వామియాదవ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర్‌గౌడ్,ఎంపీఓ సుమలత, సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.